# ఫిజికల్ సైన్స్

## వివిధ రకాల కిరణాలు, వాటి ధర్మాలు, ఉపయోగాలు

**కేథోడ్ కిరణాల ధర్మాలు:**

★ ఉత్సర్గనాళంలో దాదాపు 0.01 mm Hg పీడనం ఉన్నప్పుడు కేథోడ్ కిరణాలు ఉత్పత్తి అవుతాయి.

★ కేథోడ్ కిరణాలు ఉపరితలం నుంచి లంబంగా బయలుదేరి, సరళరేఖా మార్గంలో ఆనోడ్ వైపు ప్రయాణిస్తాయి.

★ కేథోడ్ కిరణాలు తమ మార్గంలో ఉన్న వస్తువుల నీడలను ఏర్పరుస్తాయి.

★ ఈ కిరణాలకు గతిజశక్తి ఉండటం వల్ల తమ మార్గంలోని మైకా చక్రాన్ని తిప్పుతాయి.

★ కేథోడ్ కిరణాలు ప్రతిదీప్తిని కలగజేస్తాయి. ఈ కిరణాలు జింక్ సల్ఫైడ్ లాంటి పదార్థంపై పడినప్పుడు ఆకుపచ్చని దృశ్యకాంతిని ఏర్పరుస్తాయి. అదేవిధంగా వజ్రాలపై పడినప్పుడు వేర్వేరు రంగులు ప్రదర్శిస్తాయి.

★ కేథోడ్ కిరణాలు అయస్కాంత క్షేత్రం (Magnetic Field) లో అపవర్తనం చెందుతాయి. అదేవిధంగా విద్యుత్‌క్షేత్రం (Electric Field) లో అపవర్తనం చెంది, ధనపలక వైపు వంగుతాయి. దీనివల్ల ఈ కిరణాలకు రుణావేశం ఉందనీ, ఇవి ఎలక్ట్రాన్‌ల సమూహమనీ తెలుస్తోంది.

★ కేథోడ్ కిరణాలు పల్చటి లోహపు రేకుల ద్వారా చొచ్చుకు వెళ్లగలవు (Penetration).

★ కేథోడ్ కిరణాలను కొన్ని భారలోహాలపై ప్రసరింపజేస్తే అవి X – కిరణాలను ఉత్పత్తి చేస్తాయి.

★ కేథోడ్ కిరణాల వేగం కాంతి వేగానికి 1/10వ వంతు అంటే 0.1 C గా ఉంటుంది.

★ కేథోడ్ కిరణాల ద్రవ్యరాశి సుమారుగా హైడ్రోజన్ పరమాణువులో 1/ 1837 వ వంతు ఉంటుంది.

**ఉపయోగాలు:** కేథోడ్ కిరణాలను టెలివిజన్ (TV) పిక్చర్‌ట్యూబ్‌లలో విరివిగా వాడుతున్నారు.

★ వీటిని కంప్యూటర్ డిస్‌ప్లే ట్యూబ్‌లాగా వాడుతున్నారు.

★ ప్రకటనలకు వాడే ప్రకాశచిహ్న ట్యూబులుగా వాడుతున్నారు.

★ వీటిని మనం ఇళ్లలో వాడే ట్యూబ్‌లైట్స్‌గా మారుస్తారు.

### X – కిరణాలు

1895లో రాంట్‌జన్ వేగంగా ప్రయాణించే ఎలక్ట్రాన్‌లను (కేథోడ్ కిరణాలు) టంగ్‌స్టన్ (లేదా) మాలిబ్డినం లాంటి భార లోహాలతో ఢీ కొట్టించి, X – కిరణాలను తయారు చేశాడు. X – కిరణాలు కంటికి కనిపించవు.

**ధర్మాలు:**

★ X – కిరణాలు రుజుమార్గంలో ప్రయాణిస్తాయి.

★ X – కిరణాల తరంగదైర్ఘ్యం 0.001 నానోమీటరు (0.01 A°) నుంచి 10 నానోమీటరు (100 A°) వరకు ఉంటుంది.

★ X – కిరణాల వేగం, కాంతి వేగానికి సమానం ($3 \times 10^8$ m/s)గా ఉంటుంది.

★ ఇవి విద్యుదయస్కాంత వికిరణాలు. అందుకే అయస్కాంత – క్షేత్రంలో గానీ (లేదా) విద్యుత్‌క్షేత్రంలో గానీ అపవర్తనం చెందవు. అంటే వీటికి ఎలాంటి ఆవేశం లేదు.

★ X – కిరణాలు జింక్ సల్ఫైడ్ లాంటి పదార్థాలపై పడినప్పుడు ప్రతిదీప్తిని కలిగిస్తాయి.

★ ఇవి ప్రయాణం చేసే మార్గంలో ఉన్న వాయువును అయనీకరిస్తాయి.

★ X – కిరణాలు అపారదర్శక పదార్థాల ద్వారా చొచ్చుకు వెళ్లగలవు.

★ X – కిరణాలు ఫొటోగ్రాఫిక్ పలకలపై ప్రభావాన్ని చూపిస్తాయి.

**ఉపయోగాలు:**

★ X – కిరణాలను వైద్య రంగంలో ఉపయోగించి విరిగిన ఎముకల గురించి తెలుసుకోవచ్చు.

★ పరిశ్రమల్లో వీటిని ఉపయోగించి వస్తువు తయారీలోని లోపాలను, పగుళ్లను తెలుసుకోవచ్చు.

★ X – కిరణాలను ఉపయోగించి లోహాల్లో రంధ్రాలు చేస్తారు.

★ X – కిరణాలను నేరపరిశోధనలో ఉపయోగిస్తారు.

★ విజ్ఞాన శాస్త్ర పరిశోధకులు X – కిరణాల సాయంతో అణువులు, స్ఫటికాల నిర్మాణం గురించి తెలుసుకుంటున్నారు.

★ తక్కువ తరంగదైర్ఘ్యాలున్న X – కిరణాలను (0.01 A° – 10A°) దృఢ (లేదా) కఠిన X – కిరణాలు అంటారు. వీటిని పరిశ్రమల్లోని వస్తువులను శోధించడానికి ఉపయోగిస్తారు.

★ ఎక్కువ తరంగదైర్ఘ్యాలున్న X – కిరణాలను (10A° – 100 A°) మృదు X – కిరణాలు అంటారు. వీటిని వైద్యరంగంలో వ్యాధి నిర్ధారణకు ఉపయోగిస్తారు. ఈ పద్ధతిని రేడియోగ్రఫీ అంటారు. అలాగే వీటిని కొన్నిరకాల వ్యాధుల నివారణ, చికిత్సకి ఉపయోగిస్తారు. దీన్ని 'రేడియోథెరపీ' అంటారు.

## అతినీలలోహిత కిరణాలు
## (Ultra Violet Radiations)

అతినీలలోహిత కిరణాల తరంగదైర్ఘ్యాలు దృగ్గోచర కాంతి కంటే తక్కువగా ఉంటాయి. అంటే 0.4 μmt నుంచి 1 nmt వరకు ఉంటాయి.

★ పరమాణువుల్లోని అధిక శక్తి ఉన్న ఎలక్ట్రాన్‌ల సంక్రమణం వల్ల ఇవి ఉత్పత్తి అవుతాయి. ఇవి విద్యుదయస్కాంత తరంగాలు.

★ సూర్యుడిలో కూడా ఇలాంటి స్థానాంతర చలనాలు ఉండటం వల్ల అతినీలలోహిత వికిరణాలను మనం సూర్యుడి నుంచి కూడా గ్రహిస్తాం.

★ సూర్యుడి నుంచి విడుదలయ్యే అతినీలలోహిత కిరణాల నుంచి ఓజోన్ పొర మనల్ని రక్షిస్తుంది.

★ శరీరం అతినీలలోహిత కిరణాలకి ఎక్కువకాలం గురైనప్పుడు చర్మ క్యాన్సర్‌తోపాటు అనేక చర్మవ్యాధులు వస్తాయి.

★ గత కొన్ని సంవత్సరాలుగా వాయు – ద్రావణ పిచికారులు (Aerosol Sprays), శీతలీకరణ యంత్రాలు, ఫ్లోరోకార్బన్‌లతో ఓజోన్ పొర క్షీణించిపోతోంది.

**ఉపయోగాలు:** అతినీలలోహిత కిరణాలను కృత్రిమ పుట్టగొడుగుల (మష్రూమ్ ఉత్పత్తి) పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకుని ఉపయోగిస్తారు.

## పరారుణ వికిరణాలు
## (Infra Red Radiations)

★ వీటి తరంగదైర్ఘ్యాలు 0.7 μmt నుంచి 100 μmt వరకు ఉంటాయి.

★ పదార్థాల్లోని అణువుల భ్రమణ లేదా కంపన చలనాల స్థితుల్లో మార్పు జరగడం వల్ల ఇవి ఉత్పత్తి అవుతాయి.

★ వేడిగా ఉన్న వస్తువుల నుంచి ఉష్ణం పరారుణ వికిరణాల రూపంలో ఉద్గారమవుతుంది.

★ వీటి ఉనికిని ఉష్ణమాపకాలు, థర్మోపైలులు, బోలో మీటర్లు లాంటి ఉష్ణ శోధకాలతో పరిశీలించవచ్చు.

**ఉపయోగాలు:** పరారుణ వికిరణాలను శారీరక మర్దన చికిత్సలో (ఫిజియోథెరపీ) ఉపయోగిస్తారు.

★ పరారుణ వికిరణాలను ఉపయోగించి చీకట్లో ఫొటోలు తీయవచ్చు.

## మైక్రోతరంగాలు (Micro Radiations)

★ మైక్రోతరంగాలు 10 μmt నుంచి 10 mt తరంగదైర్ఘ్య అవధిలో ఉండే విద్యుదయస్కాంత తరంగాలు.

★ ఈ తరంగాలు సాధారణంగా $10^9$ నుంచి $10^{11}$ హెర్ట్జ్‌ల మధ్య కంపిస్తున్న విద్యుదయస్కాంత డోలకాల నుంచి ఉత్పత్తి అవుతాయి.

**ఉపయోగాలు:** మైక్రోతరంగాలను సాధారణంగా రాడార్, టెలీమెట్రీ, మైక్రోవేవ్ ఓవెన్‌లాంటి వ్యవస్థల్లో ఉపయోగిస్తారు.

★ వీటిని ఉపగ్రహాల ద్వారా సమాచార ప్రసారంలో కూడా ఉపయోగిస్తారు.

### రేడియోతరంగాలు (Radiowaves)

★ రేడియోతరంగాల తరంగదైర్ఘ్యం 1 mt నుంచి 100 kmts వరకు ఉంటుంది.

★ తక్కువ పౌనఃపున్యాలున్న విద్యుదయస్కాంత డోలనాల నుంచి ఇవి ఉత్పత్తి అవుతాయి.

★ విద్యుత్ వలయంలోని ఎలక్ట్రాన్లకు త్వరణం కలిగించడం వల్ల కూడా ఇవి ఉత్పత్తి అవుతాయి.

**ఉపయోగాలు:** రేడియోతరంగాలు సమాచారాన్ని తీసుకుని చాలా దూరం వరకు ప్రయాణించగలవు.

★ ఇవి గ్రహాంతరాల నుంచి కూడా ప్రసరిస్తుంటాయి. గ్రహాంతర రేడియో ఉద్గారాలను ఉపయోగించి పటచిత్రనం చేయడాన్ని రేడియో – ఖగోళశాస్త్రం అంటారు.

★ దృశ్యమాన దూరదర్శనులతో (Optical Telescopes) కనుక్కోలేని విషయాలను ఈ పద్ధతిలో తెలుసుకోవచ్చు.

### గామా (γ) కిరణాలు

★ అత్యల్ప తరంగదైర్ఘ్యాలున్న విద్యుదయస్కాంత వికిరణాలు γ – కిరణాలు. వీటి తరంగదైర్ఘ్యం 0.0001 nm (0.001A°) నుంచి 0.1 nm (1A°) వరకు ఉంటుంది.

★ రేడియోధార్మిక పదార్థాలు ఉదాహరణకు 92U235 (యురేనియం ఐసోటోప్) లాంటివి γ – కిరణాలను ఉద్గారం చేస్తాయి.

★ ఒక ఉత్తేజ కేంద్రకం, తన భూస్థాయిని చేరుకుంటున్నప్పుడు కూడా γ – కిరణాలు ఉత్పత్తి అవుతాయి.

**ఉపయోగాలు:** γ – కిరణాలు అత్యధికంగా చొచ్చుకు వెళ్లగల విద్యుదయస్కాంత వికిరణాలు కావడంతో వీటిని క్యాన్సర్ చికిత్సలో ఉపయోగిస్తారు.

### α, β, γ వికిరణాల ధర్మాలు

**α – కణాల ధర్మాలు**

ఒక α (ఆల్ఫా) కణంలో రెండు ప్రోటాన్‌లు, రెండు న్యూట్రాన్‌లు ఉంటాయి. ఇది ద్విగుణ అయనీకరణం చెందిన హీలియం పరమాణువు ($He_2^4$)కు సమానం.

★ α – కణాల ద్రవ్యరాశి ప్రోటాన్‌ల ద్రవ్యరాశికి '4' రెట్లు. వీటి ఆవేశం ప్రోటాన్ ఆవేశానికి '2' రెట్లు ఉంటుంది.

★ α – కణాల వేగం గాలిలో సుమారు $10^7$ మీ./సె. క్రమంలో ఉంటుంది.

★ మిగతా కణాలతో పోల్చినప్పుడు α – కణాలకు అత్యధిక అయనీకరణ సామర్థ్యం ఉంటుంది.

★ β – కణాలు, γ – కిరణాలతో పోల్చినప్పుడు α – కణాలకు చొచ్చుకువెళ్లే సామర్థ్యం చాలా తక్కువ.

★ α – కణాలు విద్యుత్, అయస్కాంతక్షేత్రాల వల్ల అపవర్తనం చెందుతాయి.

**β – కణాల ధర్మాలు**

★ β – కణాలు వేగంగా కదిలే ఎలక్ట్రాన్‌లు (fast moving electrons).

★ β – కణం ద్రవ్యరాశి, ఆవేశాలు ఎలక్ట్రాన్‌కి సమానంగా ఉంటాయి. కాబట్టి β – కణాన్ని $_{-1}e^{\circ}$ (లేదా) $_{-1}\beta^{\circ}$ గా సూచిస్తారు.

★ β – కణాల వేగం గాలిలో సుమారు $10^8$ మీ./సె. గా ఉంటుంది.

★ β – కణాల అయనీకరణ శక్తి α – కణాల కంటే తక్కువగా, γ – కిరణాల కంటే ఎక్కువగా ఉంటుంది.

★ వీటి చొచ్చుకువెళ్లే సామర్థ్యం α – కణాల కంటే ఎక్కువగా, γ – కిరణాల కంటే తక్కువగా ఉంటుంది.

★ ఇవి విద్యుత్, అయస్కాంతక్షేత్రాల వల్ల అపవర్తనం చెందుతాయి. వీటి అపవర్తనం α – కణాల కంటే ఎక్కువగా ఉంటుంది.

★ β – కణాలు ఫొటోగ్రాఫిక్ ప్లేట్లను ప్రభావితం చేస్తాయి. ప్రతిదీప్తి పదార్థంపై మెరుపులను ఏర్పరుస్తాయి.

www.eenadupratibha.net

**γ – కిరణాల ధర్మాలు:**

★ γ – కిరణాలు విద్యుదయస్కాంత వికిరణాలు. వీటి తరంగదైర్ఘ్యాలు X – కిరణాల కంటే తక్కువగా ఉంటాయి.

★ γ – కిరణాలు కాంతివేగం ($3 \times 10^8$ మీ./సె.) తో సమానంగా ప్రయాణిస్తాయి.

★ వీటికి అయనీకరణ శక్తి చాలా తక్కువ.

★ γ – కిరణాలకు చొచ్చుకు వెళ్లగల సామర్థ్యం చాలా ఎక్కువ.

★ γ – కిరణాలపై విద్యుత్, అయస్కాంత క్షేత్రాల ప్రభావం ఉండదు.

★ ఇవి ఫొటోగ్రాఫిక్ ప్లేట్లను ప్రభావితం చేస్తాయి.

★ γ – కిరణాలను క్యాన్సర్ కణాల నిర్మూలనకు ఉపయోగిస్తారు.

## మాదిరి ప్రశ్నలు

**1.** కిందివాటిలో అత్యధిక అయనీకరణ సామర్థ్యం ఉన్నవి?

ఎ) α – కణాలు బి) β – కణాలు సి) γ – కిరణాలు డి) X – కిరణాలు

**2.** కిందివాటిలో అత్యధికంగా చొచ్చుకు వెళ్లే సామర్థ్యం ఉన్నవి?

ఎ) α – కణాలు బి) β – కణాలు సి) γ – కిరణాలు డి) X – కిరణాలు

**3.** రేడియోధార్మికతలో వెలువడే విద్యుదయస్కాంత వికిరణాలు ఏవి?

ఎ) α – కణాలు బి) β – కణాలు సి) γ – కిరణాలు డి) X – కిరణాలు

**4.** అయస్కాంత క్షేత్రంలో అపవర్తనం కానివి ఏవి?

ఎ) α – కణాలు బి) β – కణాలు సి) γ – కిరణాలు డి) ఎలక్ట్రాన్‌లు

**5.** ఉత్సర్గనాళంలో కేథోడ్ కిరణాలు ఏ పీడనం వద్ద ఉత్పత్తి అవుతాయి?

ఎ) 0.01 mm Hg బి) 0.001 mm Hg సి) 0.1 mm Hg డి) 1 mm Hg

**6.** కిందివారిలో X – కిరణాలను కనుక్కున్న శాస్త్రవేత్త ఎవరు?

ఎ) కూలిడ్జ్ బి) న్యూటన్ సి) రాంట్‌జన్ డి) ఐన్‌స్టీన్

**7.** కిందివాటిలో అతినీలలోహిత కిరణాల తరంగదైర్ఘ్యం ఏది?

ఎ) 0.4 μm – 0.7 μm బి) 0.4 μm – 1 nm సి) 10 μm – 10 m డి) 0.7 μm – 100 μm

**8.** చీకటిలో ఫొటోలు తీయడానికి కింది ఏ విద్యుదయస్కాంత వికిరణాలు ఉపయోగపడతాయి?

ఎ) పరారుణ వికిరణాలు (IR) బి) అతినీలలోహిత వికిరణాలు (UV)

సి) మైక్రో తరంగాలు డి) రేడియో తరంగాలు

**9.** కిందివాటిలో ఏ విద్యుదయస్కాంత వికిరణాలకు అత్యల్ప తరంగదైర్ఘ్యాలు ఉంటాయి?

ఎ) మైక్రో తరంగాలు బి) X – తరంగాలు సి) γ – కిరణాలు డి) అతినీలలోహిత కిరణాలు

**జవాబులు**

1–ఎ; 2–సి; 3–సి; 4–సి; 5–ఎ; 6–సి; 7–బి; 8–ఎ; 9–సి.

**రచయిత: డి. అన్వర్ బాషా**